# కామజీత్ అంటే సదా సర్వ హద్దు కోరికలకు అతీతంగా ఉండేవారు.....23-12-85

దు:ఖహర్త, సుఖకర్త శివబాబా మాట్లాడుతున్నారు :-

బాప్‌దాదా తన చిన్న, శ్రేష్ట సుఖీ ప్రపంచాన్ని చూస్తున్నారు.ఒకవైపు చాలా పెద్ద అసారమైన ప్రపంచం, రెండవవైపు చిన్న సుఖీ ప్రపంచం. ఈ సుఖీ ప్రపంచంలో బ్రాహ్మణాత్మలైన మీరు సుఖ,శాంతులతో సంపన్నంగా ఉన్నారు. ఎందుకంటే పవిత్రత, స్వచ్ఛత ఆధారంగానే ఈ సుఖ, శాంతిమయ జీవితం ఉంటుంది. ఎక్కడ పవిత్రత మరియు స్వచ్ఛత ఉంటుందో అక్కడ దు:ఖం, అశాంతి నామమాత్రంగా కూడా ఉండదు.పవిత్రత యొక్క కోటలో ఈ చిన్న సుఖమయ ప్రపంచం ఉంది. ఒకవేళ ఈ పవిత్రత యొక్క కోట నుండి సంకల్పమాత్రంగా అయినా బయటికి వస్తే అప్పుడే దు:ఖం, అశాంతి యొక్క ప్రభావాన్ని అనుభవం చేసుకుంటారు. బుద్ధి రూపి పాదం కోట లోపల ఉంటే సంకల్పంలో ఏమిటి,స్వప్నంలో కూడా దు:ఖం,అశాంతి యొక్క అల రాదు. దు:ఖం, అశాంతి కొద్దిగా అయినా అనుభవం అవుతుంది అంటే తప్పకుండా ఏదోక అపవిత్రత యొక్క ప్రభావం ఉన్నట్లే. కేవలం కామ వికారాన్ని జయించటం, విశ్వాన్ని జయించటం ఇది పవిత్రత కాదు, కానీ కామ వికారం యొక్క వంశం,ఈ హద్దు కోరికలు. కామజీత్ అంటే అన్ని కోరికలను జయంచటం.ఎందుకంటే కోరికలనేవి చాలా విస్తారంగా ఉంటాయి. ఒకటి - వస్తువుల యొక్క కోరిక, రెండు - వ్యక్తి ద్వారా హద్దు ప్రాప్తి యొక్క కోరిక, మూడు - సంబంధం నిలుపుకోవటంలో అనేక రకాలైన హద్దు కోరికలు ఉత్పన్నం అవుతాయి.నాల్గవది - సేవా భావనలో కూడా హద్దు యొక్క కోరిక ఉత్పన్నం అవుతుంది. ఈ నాలుగు రకాలైన కోరికలను సమాప్తి చేసుకోవటం అంటే సదాకాలికంగా దు:ఖం, అశాంతిని జయించటం. ఇప్పుడు ఈ నాలుగు రకాలైన కోరికలను సమాప్తి చేసుకున్నానా? అని స్వయాన్ని అడగండి. ఏ వినాశి వస్తువైనా బుద్ధిని తన వైపు ఆకర్షితం చేసుకుంటుంది అంటే తప్పకుండా ఆ కోరిక యొక్కరూపం తగుల్పాటుగా మారినట్లే.రాయల్‌గా మాకు కోరిక లేదు కానీ మంచిగా అనిపిస్తుంది అని మాట మార్చి చెప్తారు.వస్తువైనా, వ్యక్తి అయినా కానీ ఎవరి పట్ల అయినా విశేష ఆకర్షణ ఉంటే ఆ వ్యక్తి మరియు వస్తువే మంచిగా అనిపిస్తున్నారు అంటే అదే కోరిక. అందరు, అన్నీ మంచిగా అనిపించటం అనేది యదార్థమైనది. కానీ వీరే మంచిగా అనిపిస్తున్నారు అనటం అయదార్థం.

ఈ కోరిక యొక్క రాయల్ రూపం ఏమిటంటే - ఎవరోఒకరి సేవ మంచిగా అనిపించటం, ఎవరోఒకరి పాలనే మంచిగా అనిపించటం, ఎవరోఒకరి గుణాలే మంచిగా అనిపించటం, ఎవరోఒకరి స్వభావమే మంచిగా అనిపించటం. మంచి యొక్క సువాసన తీసుకోవటం మరియు ఆ మంచిని స్వయంలో ధారణ చేయటం వేరే విషయం. కానీ ఈ మంచితనం కారణంగా వీరే మంచివారు - ఇలా మంచిగా అనటం కోరికలోకి మారిపోతుంది. వీరు దు:ఖం, అశాంతిని ఎదుర్కోలేరు. ఒకటి - ఆ మంచి వెనుక పడి స్వయం మంచిగా అవ్వటం నుండి వంచితం అవ్వటం. రెండవది - శత్రుత్వ భావన కూడా క్రిందికి తీసుకువచ్చేస్తుంది. ఒకటి,ప్రభావితం అయ్యే కోరిక, రెండవది, విరోధభావంతో లేదా ఈర్ష్య భావనతో కోరిక. అది కూడా సుఖ, శాంతినిసమాప్తి చేసేస్తుంది. సదా మనస్సు అలజడిలోకి వచ్చేస్తుంది. ప్రభావితం అయిన దానికి


Created by Universal Document Converter

గుర్తు – తగుల్పాటు మరియు లొంగుపాటు.ఇలా ఈర్ష్య లేదా శత్రుత్వ భావంతో ఉండేవారి గుర్తు – మొండితనంతో ఉండటం మరియు ఋజువు చేసుకోవటం. రెండు భావాలలో ఎంత శక్తి, ఎంత సమయం సమాప్తి చేసుకుంటున్నారు! ఇది తెలియటంలేదు. రెండు చాలా నష్టాన్ని ఇస్తాయి. స్వయం కూడా అలజడి అవుతారు మరియు ఇతరులను కూడా అలజడి చేస్తారు. ఆ స్థితి ఉన్న వారికి ఆ సమయంలో వారి నినాదమేమిటంటే – దు:ఖం ఇవ్వటం మరియు దు:ఖంతీసుకోవటమే. ఏది ఏమైనా చేయాల్సిందే, ఆ కోరిక ఆ సమయంలో అలా మాట్లాడుతుంది, బ్రాహ్మణాత్మ మాట్లాడదు. అందువలనే సుఖ,శాంతి యొక్క ప్రపంచం నుండి బుద్ధి రూపి పాదంతో బయటికి వచ్చేస్తుంది. అందువలన ఈ రాయల్ కోరికలపై కూడా విజయీగా అవ్వండి. ఈ కోరికలతో కూడా కోరికంటే ఏమిటో తెలియని స్థితిలోకి రండి.

రెండు భావాలలో నేను ఈ విషయంచేసి చూపిస్తాను అని సంకల్పం చేస్తారు, ఎవరికి చేసి చూపిస్తారు? బాబాకా లేక బ్రాహ్మణ పరివారానికా? ఎవరికి చేసి చూపిస్తారు? ఇది చేసి చూపించటం కాదు, పడిపోయి చూపించటం అనుకోండి. ఇదేమైనా చూపించడానికి అద్భుతమైన విషయమా ఏమిటి! పడిపోవటం ఏమైనా చూసే విషయమా ఏమిటి! నేను సేవ చేసి చూపిస్తాను, నేను పేరుని ప్రఖ్యాతి చేసి చూపిస్తాను ఇలా హద్దు ప్రాప్తి యొక్క నషాతో మాట్లాడుతున్నారు ఈ మాటలు ఉన్నతమైన మాటలా? పరిశీలన చేసుకోండి. మాట్లాడటం సింహంలా మాట్లాడుతున్నారు కానీ మేకలా అవుతున్నారు. ఎలా అయితే ఈరోజుల్లో కొంతమంది సింహం యొక్క, కొంతమంది ఏనుగు యొక్క, కొంతమంది రావణునియొక్క, కొంతమంది రాముడి యొక్క ముఖాలు పెట్టుకుంటున్నారు కదా! అలాగే మాయ సింహం యొక్క ముఖాన్ని పెడుతుంది. నేను ఇది చేసి చూపిస్తాను, ఇది చేస్తాను అంటారుకానీ మాయ తన వశం చేసుకుని మేకలా చేసేస్తుంది. నాది అనేది రావటం అంటే ఏదోక హద్దు కోరికకు వశీభూతం అవ్వటం.యుక్తీయుక్తమైన భాష మాట్లాడండి మరియు భావన కూడా యుక్తీయుక్తంగా పెట్టుకోండి. ఇది తెలివి కాదు కానీప్రతి కల్పం సూర్యవంశీ నుండి చంద్రవంశీగా అయ్యేటందుకు ఓడిపోవటం. కల్ప,కల్పం చంద్రవంశీగా అవ్వాల్సే ఉంటుంది. మరి ఇది ఓటమి అయ్యిందా లేక తెలివి అయ్యిందా? ఇటువంటి తెలివిని చూపించకండి. అభిమానంలోకి రాకండి, అవమానంలోకి రాకండి. కొద్దిగా కూడా సంకల్ప మాత్రంగా కూడా అభిమానం, అవమానం యొక్క భావన లేదు కదా? అని పరిశీలించుకోండి. ఎక్కడ అభిమానం మరియు అవమానం యొక్క భావన ఉంటుందో అక్కడ స్వమానం యొక్క స్థితిలో స్థితులుకాలేరు.స్వమానం అన్ని కోరికలను తొలగిస్తుంది. మరియు సదా సుఖ ప్రపంచంలలో సుఖ,శాంతి యొక్క ఊయలలో ఊగుతూ ఉంటారు. దీనినే సర్వ కోరికలను జయించినవారే విశ్వాన్ని జయిస్తారు అని అంటారు. బాప్‌దాదా చిన్న సుఖీ ప్రపంచాన్ని చూస్తున్నారు. సుఖ ప్రపంచం నుండి మీ స్వదేశం నుండి వరాయి దేశంలోకి బుద్ధి రూపి పాదంతో ఎందుకు వెళ్తున్నారు? పరధర్మం, పరదేశం దు:ఖాన్నిచ్చేవి. స్వధర్మం, స్వదేశం సుఖాన్నిచ్చేవి. సుఖసాగరుని బాబా పిల్లలు, సుఖ ప్రపంచం యొక్క అనుభవీ ఆత్మలు, అధికారి ఆత్మలు కనుక సదా సుఖీగా ఉండండి, శాంతిగా ఉండండి.అర్ధమైందా!

దేశ, విదేశీ స్నేహి పిల్లలు తమ ఇంటికి మరియు బాబా ఇంటికి తమ అధికారం తీసుకునేటందుకు చేరుకున్నారు. అధికారి పిల్లలను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు.


Created by Universal Document Converter

ఎలా అయితే సంతోషంతో వచ్చారో అలాగే సదా సంతోషంగా ఉండే విధి, ఈ రెండు విషయాలను సంకల్పంలో కూడా త్యాగం చేసి, సదాకాలికంగా భాగ్యవంతులుగా అయ్యి వెళ్ళాలి. తీసుకునేటందుకు వచ్చారు కానీ తీసుకోవటంతో పాటు మనస్సుతో ఎగిరేకళలో ఏ బలహీనత విఘ్నరూపంగా అవుతుందో అది వదిలి వెళ్ళాలి. ఇది వదలటమే తీసుకోవటం. మంచిది.

సదా సుఖ ప్రపంచంలో ఉంటూ సర్వ కోరికలను జయించేవారికి, సదా సర్వాత్మల పట్ల శుభభావన, శుభకామన ఉంచుకునే శ్రేష్ఠాత్మలకు, సదా స్వమానమనే సీట్‌పై స్థితులై ఉండే విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## విశాలబుద్ధి ఆత్మల యొక్క గుర్తులు.....30-12-85

దాత మరియు విధాత బాప్‌దాదా తన స్నేహి, సహయోగి మరియు సహజయోగి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు సర్వ స్నేహి, సహయోగి, సహజయోగి పిల్లలతో స్నేహసాగరుడు, సర్వ ఖజనాల విధాత, వరదాత బాబా ఆత్మిక కలయిక జరుపుకునేటందుకు వచ్చారు. ఈ ఆత్మికస్నేహం యొక్క కలయిక అంటే ఆత్మల కలయిక విచిత్ర కలయిక. మొత్తం కల్పంలో ఈవిధమైన ఆత్మిక కలయిక జరుగదు. ఈ సంగమయుగంలోనే ఈ ఆత్మిక కలయిక యొక్క వరదానం లభించింది. ఈ వరదాని సమయంలో వరదాత బాబా ద్వారా వరదాని పిల్లలు ఈ అవినాశి వరదానాన్ని పొందుతున్నారు. బాబాకి కూడా విధాత మరియు వరదాత యొక్క అవినాశి పాత్ర ఈ సమయంలోనే నడుస్తుంది. ఈ సమయంలోనే వరదానాలకు అధికారి ఆత్మలు తమ సదాకాలిక వరదానాలను పొందుతున్నారు. ఈవిధమైన ఆత్మిక కలయికను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు - ఎంత సాధారణ అమాయక ఆత్మలు ఇటువంటి శ్రేష్ట ప్రాప్తిని పొందడానికి నిమిత్తం అయ్యారు అని! ఎందుకంటే అందరు రాజ్య విద్య, విజ్ఞాన విద్య, అల్పకాలికి రాజ్యాధికారం, ధర్మనేతల అధికారం ఉన్నవారినే విశేషాత్మలుగా అనుకుంటారు.కానీ బాప్‌దాదా ఏ విశేషత చూస్తున్నారు? అన్నింటికంటే మొదటి విశేషత - స్వయాన్ని మరియు బాబాని తెలుసుకోవటం, ఈ విశేషత బ్రాహ్మణాత్మలైన మీలో తప్ప ఏ పేరున్న ఆత్మలలో లేదు. అందువలనే అమాయకంగా, సాధారణంగా ఉంటూ, వరదాత నుండి వరదానం తీసుకుని జన్మ,జన్మలకు విశేష పూజ్యాత్మలుగా అవుతున్నారు. ఈరోజుల్లో పేరున్న ఆత్మలు కూడా పూజ్యాత్మల ముందు నమస్కారం చేస్తారు. అటువంటి విశేషాత్మలుగా అయ్యారు. ఈవిధమైన ఆత్మిక నషా అనుభవం చేసుకుంటున్నారా? నిరాశావాదులను ఆశావాదులుగా చేయటమే బాబా యొక్క విశేషత. బాప్‌దాదా వతనంలో కూడా పిల్లలను చూసి నవ్వుకుంటున్నారు. ఏ అజ్ఞాని ఆత్మకైనా ఈ సభలో ఉన్నవారందరు విశ్వరాజ్యాధి కారులు అని చెప్తే అంగీకరిస్తారా? ఆశ్చర్యపోతారు. కానీ బాబాకి మనస్ఫూర్వక స్నేహి ఆత్మలు, మనస్ఫూర్వక స్నేహ భావన ఉన్న పిల్లలంటేనే ఇష్టం. మనస్ఫూర్వక స్నేహమే శ్రేష్టప్రాప్తి పొందడానికి ఆధారం. మనస్ఫూర్వక స్నేహం దూరంగా ఉన్నవారిని కూడా మధువనం నివాసిగా చేస్తుంది. మనస్ఫూర్వకమైన స్నేహమే మనోభిరాముడైన బాబాకి ఇష్టం. అందువలనే ఎవరు, ఎలా


Created by Universal Document Converter